# జాయ్‌ఫుల్ రైడ్

• ఉత్సాహంగా సాగుతున్న స్కైఫెస్ట్ • రెండోరోజూ సందర్శకుల కిటకిట



'ఆకాశగంగ' విన్యాసం

సాక్షి, సిటీబ్యూరో/గచ్చిబౌలి/సెంట్రల్ యూనివర్సిటీ:

వేకువజామునే చల్లటి గాలుల నడుమ హాట్ ఎయిర్ బెలూన్ రైడ్...సాయంత్రం వేళలో తరగని ఉత్సాహంతో జాయ్ రైడ్...వీటికి మధ్యలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఆకాశగంగ బృంద సభ్యుల పారా జంపింగ్ విన్యాసాలు...రాత్రి వేళ రప్పర్ బాద్‌షా లైవ్ కన్సర్ట్...దిల్ దడ్కనే దూ మూవీ షో...మొత్తంగా గురువారం రోజంతా 'యాక్ట్ ఫైబర్‌నెట్ స్కై ఫెస్ట్-2015' సందడిగా సాగింది.

రోటరీ క్లబ్ ఆఫ్ బంజారా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఫెస్ట్‌కు 'సాక్షి' మీడియా పార్టనర్‌గా వ్యవహరిస్తోంది. సెలవుదినం కావడంతో రెండోరోజు వేలమంది తరలి వచ్చారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ...జీవిత చరమాంకంలో ఉన్న వారికి చేదోడుగా ఉంటూ...వైద్య సేవలందిస్తున్న స్పర్శ్ హాస్పైస్‌కు నిధుల సమీకరణలో భాగంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని బంజారా రోటరీ క్లబ్ అధ్యక్షుడు రాంమోహన్ తెలిపారు.

## అద్భుత విన్యాసాలు

రాహుల్ ఝూ నేతృత్వంలోని తొమ్మిది మంది సభ్యులు త్రివర్ణపతకాన్ని ఆకాశంలో ఎగురవేసిన మాదిరి విహరించి, తర్వాత విడిపోయి నేలమీదకు దిగారు. ఈ బృందం అద్భుత విన్యాసాలకు సందర్శకులు మైమరచిపోయారు. 'ఇది మరిచిపోలేని రోజు. ఇదే సిటీకి చెందిన నా భార్యతో పాటు అత్త మామ, కుటుంబసభ్యుల ముంగిట పారా జంపింగ్ చేయడం లైఫ్‌లో మరిచిపోలేను. ఇప్పటిరవకు మా ఆకాశ గంగ సభ్యులం దాదాపు 40 వేల జంప్‌లు చేశాం. జంపింగ్ చేయడం సులభం. ఇక్కడి స్టేడియంలో ఉన్న ఫ్లడ్‌లైట్ల వల్ల ల్యాండింగ్ కాస్త కష్టమనిపించింది. రెండోసారి సిటీలో పారా జంపింగ్ చేయడం ఆనందంగా ఉంద'ని ఆకాశగంగ టీమ్ సభ్యుడు రాహుల్ ఝూ అన్నారు. పాఠశాలలు, కళాశాలలకు సెలవు కావడంతో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలతో కలిసి ఈ ఫెస్ట్‌కు వచ్చారు. దీంతో స్టాళ్లు కిక్కిరిసిపోయాయి. గురువారం ఒక్కరోజే దాదాపు 600 మంది జాయ్ రైడ్‌కు బుక్ చేసుకున్నారు. రూ.3.6 లక్షల విలువైన అల్‌టి రైన్ సైకిల్ తొక్కేందుకు చాలా మంది ఆసక్తి చూపారు. బంగీ జంప్, బౌన్సీపార్క్, రింగ్‌ద ఎలిఫెంట్, బెలూన్ ట్విస్టర్, అర్చరీ, చోటా జాదుగర్, బెలూన్ షూటింగ్, నెయిల్ ఆర్ట్, టాట్యూస్‌కు జై కొట్టారు. మైండ్ గేమ్, డంక్ ఇట్, పింగ్ పాంగ్ తదితర ఆటలతో పెద్దలు సేదతీరారు.



కార్నివాల్ డ్యాన్స్...

### ఆకాశం నుంచి సిటీ చూడటం వింత అనుభూతి...



ఆకాశం నుంచి హైదరాబాద్‌ను చూడటం చాలా ఆనందంగా అనిపించింది. స్కైఫెస్ట్‌లో ఆకాశ విన్యాసాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శీతకాల వేళలో ఇలాంటి కార్యక్రమాలు కుటుంబాలకు మంచి ఆనందాన్ని కల్గిస్తాయి.

\- పెండ్యాల శిరీష, మియాపూర్

### థ్రిల్‌గా అనిపించింది



హాట్ ఎయిర్ బెలూన్ రైడ్ వినోదాన్నిచ్చింది. సాయంత్రం వేళలో జరిగిన జాయ్ రైడ్‌ను కుటుంబసభ్యులతో కలిసి ఎంజాయ్ చేశా. తొలిసారిగా ఇలా బెలూన్‌లో విహరించడం, పైకెళ్లి కింది ప్రాంతాలను చూడటం చాలా థ్రిల్‌గా అనిపించింది. ఇక్కడికి వచ్చిన వారు ఈ ఫెస్ట్‌ను ఎంతో ఆస్వాదించొచ్చు.

\- రామ్‌సింగ్, రాజేంద్రనగర్



హాట్ బెలూన్ రైడ్

## నేటి కార్యక్రమాలు

లాంగ్ రైడ్: ఉదయం 5 నుంచి 8 గంటలు
జాయ్ రైడ్: మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 6 గంటలు
కార్నివల్ : (మధ్యాహ్నం 2.30-రాత్రి 10.30)
అక్రోబ్యాట్స్, మెజీషియన్స్, క్రిస్టాల్‌ఆక్ట్, లేజమ్ డ్యాన్స్, ఏరియల్ ఆక్ట్, ఫైర్ డ్యాన్సింగ్ దువో, సల్సా, స్టిక్ డ్యాన్స్, సాలో సిల్క్ షో, కార్టూన్ మస్కట్స్, క్లోన్, సోలో హులాహూప్, హిప్ హప్ జంపింగ్ రోప్, ఇండియన్ కార్నివల్ డ్యాన్సర్స్, జగ్లర్స్, ఫెయిరీ వింగ్ ఆక్ట్, రోలర్ బ్యాలన్స్
కన్సర్ట్స్...
దేవిశ్రీ ప్రసాద్ లైవ్ షో... రాత్రి 7నుంచి 10గంటల వరకు
మూవీ: జగదేకవీరుడు... అతిలోక సుందరి (తెలుగు) రాత్రి 10.30 నుంచి..